**గౌరవనీయులైన ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి అభినంద్ కుమార్ షావలి**

**రిట్ పిటిషన్ నెంబరు.19200/2022**

**ఉత్తర్వు:** *( గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ చే వెలువరిచబడినది )*

అమీర్ పేట్ తహాశీల్దార్ (తహసీలు దారు ఉండే కార్యలయం) హైదరాబాద్ జిల్లా తహాశీల్దారు మరియు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ 11-04-2022 తేదీన జారీ చేసిన ఉత్తర్వును ఈ కోర్టు తెలంగాణ రాష్ట్ర భూ ఆక్రమణ చట్టం, 1905 (సంక్షిప్తంగా భూ ఆక్రమణ చట్టం ) కింద ఉన్న అధికారాలను రద్దు చేయాలని పిటిషనరులు ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

2. కేసులోని వాస్తవాల ప్రకారం. ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణం లోని ఖాళీ స్థలాన్నీ, ప్రభుత్వ మానసిక వైద్యశాల ప్రాంగణం లోపలి భూ భాగాన్ని పలువురు అక్రమంగా ఆక్రమించారని పేర్కొంటూ రిట్ పిటిషన్ (ప్రజా ప్రయోజన వ్యాజ్యం) నంబరు.4/2019 దాఖలైంది.రాష్ట్ర ప్రభుత్వం ఆక్రమణ దారులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో కోర్టు ఆదేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మానసిక వైద్యశాల ప్రాంగణం ఖాళీ స్థలంలో ఆక్రమణ దారులపై చర్యలు ప్రారంభించిందని పేర్కొంటూ స్టేటస్ రిపోర్టు దాఖలు చేసింది.సదరు ప్రజా

ప్రయోజన వ్యాజ్యం తుది తీర్పు పెండింగులో ఉంది.

అయితే, భూ ఆక్రమణ చట్టం 1905 కింద రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిన తర్వాత,సమర్ధాధికారి 11-04-2022 తేదీన జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలైంది. కేసులో వెల్లడించిన మరిన్ని వాస్తవాల ప్రకారం... ప్రభుత్వ మానసిక వైద్యశాల ప్రహరీ లోపలి వైపు ప్రభుత్వ భూమిని ఆ క్రమించిన రిట్ పిటిషన్ దారులందరికి భూ ఆక్రమణ చట్టం, 1905, సెక్షన్ 7 కింద నోటీసులు జారీ చేయబడ్డాయి. నోటీసులు స్వీకరించిన వాళ్ళందరూ సమాధానం దాఖలు చేయడంతో 11-04-2022 తేదీన తుది ఉత్తర్వు జారీ చేయబడింది మరియు ఆ ఉత్తర్వు అప్పీలు చేయదగిన ఉత్తర్వు అన్న విషయం నిర్వివాదాంశం.

3. ప్రస్తుత రిట్ పిటిషన్ లో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోవడానికి వీలులేకపోతోంది.

4. విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది వాదనలను వినిపిస్తూ ఎత్తైన ప్రహరీ గోడ కలిగిన ప్రభుత్వ మానసిక వైద్యశాల లోపల ప్రస్తుత రిట్ పిటిషనరులు చిన్న చిన్న ఇళ్లు నిర్మించుకున్నారు. వాళ్లు ఆక్రమణ దారులు. ఈ నేపధ్యంలో ప్రభుత్వ మానసిక వైద్యశాల వార్డుల్లో ఉన్న వాళ్లు బలవంతంగా తాళాలు వేసుకోవాల్సి వస్తోందని మరియు వాళ్లు ప్రభుత్వ మానసిక వైద్యశాల ప్రాంగణంలో స్వేచ్ఛగా సంచరించే అవకాశాన్ని

కోల్పోయారని మరియు కోర్టు ఉత్తర్వుల ప్రకారం చట్ట పరంగా చర్యలు మొదలు పెట్టారని నివేదించారు.

5. పిటిషనరుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ బహులూల్ ఖాన్ గూడలో ఉన్న పాత సర్వే నెంబరు.58/1, కొత్త సర్వే నెంబరు. 127/1 లోని 97.14 గుంటల భూమికి దివంగత నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ సంపూర్ణ అధికారం గల యజమాని మరియు అదే భూమిని రాయల్ ఎయిర్ ఫోర్స్ శాఖ వారు  స్వాధీన పర్చుకున్నారని, ఆ తర్వాత హైదరాబాద్ ప్రభుత్వానికి అప్పగించడంతో ప్రభుత్వం దివంగత నవాబ్ రాయీస్ యార్ జంగ్ కు, ఆ తర్వాత అతని కుమారుడైన మిర్ ఫజిలత్ హూస్సేన్ ఖాన్ కు అద్దెలు చెల్లించినట్లుగా తెలిపారు.వివిధ శాఖలు భూ స్వాములతో లీజు ప్రాతిపదికన ఒప్పందాలు కుదుర్చుకున్నాయని మరియు ఆ భూమిలో కొంతమేర ప్రభుత్వ మానసిక వైద్యశాల ప్రహరీ గోడ నిర్మించారని పేర్కొన్నారు.పిటిషనరుల  వాదనల ప్రకారం నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ వద్ద నుంచి భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు రిట్ పిటిషన్ నంబరు. 9717/93 దాఖలు చేశారని, అది అనుమతించ బడడంతో దాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిట్ అప్పీలు దాఖలు చేసిందని, అది కొట్టి వేయబడడంతో చివరికి దాఖలైన యస్.ఎల్.పి కూడా కొట్టి వేయబడింది.

6. రిట్ పిటిషన్ నంబరు.97174/1993లో జారీ అయిన ఉత్తర్వును ఈ కోర్టు జాగ్రత్తగా పరిశీలించింది. అందులో పిటిషన్ దారులకు సంబంధించి ప్రసక్తిలో ఉన్న భూమి గురించి ఎక్కడా ఎలాంటి ప్రస్తావన లేదు.అంతే కాదు, తమకు ప్రసక్తిలో ఉన్న భూమి పైన హక్కులున్నాయని పిటిషనరులు నిరూపించుకునేందుకు గాని, లేదా దిగవంగత నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ గాని అతని వారసులు గాని పిటిషనరులకు అనుకూలంగా రాసిన ఎలాంటి యాజమాన్య పత్రాలు రికార్డులో లేవు. ప్రాధమికంగా, పిటిషనరులు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని తెలియడమే కాదు వాళ్ల *నివాసాలు ప్రభుత్వ* మానసిక వైద్యశాల ప్రహరీ లోపలి వైపు ఉన్నప్పటికి , ప్రభుత్వ మానసిక వైద్య శాలలో ఉన్న వాళ్లు స్వేచ్ఛగా సంచరించడానికి లేకుండా నిరోధిస్తూన్నారని తెలుస్తోంది.

7. పిటిషనరులు తరపున న్యాయవాది 13-06-2022 తేది నాటి దరఖాస్తుతో పాటుగా కొన్ని పత్రాలను దాఖలు చేస్తూ డబ్ల్యు.పి.నెంబరు.9717/1993లో వెలువడిన ఉత్తర్వును ప్రస్తావించారు.

8. పైన పేర్కొనబడిన ఉత్తర్వును కోర్టు పరిశీలించింది. తమ పేర్లకు పట్టా దారు పాసు పుస్తకాలలో నమోదు చేయాలని ప్రతి వాదులను ఆదేశించాల్సిందిగా మహమ్మద్ ఖాసిం మరియు శ్రీమతి అమీనా బేగం కోర్టును అభ్యర్ధిస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసిన

కేసు.

డబ్ల్యు.పి.నెంబరు.9717/1993లోని భూమి విషయం కచ్చితంగా ప్రసక్తిలో ఉన్న అక్రమించిన భూమికి సంబంధించినది కాదు. ఆ ఉత్తర్వు ప్రకారం మహమ్మద్ ఖాసిం మరియు శ్రీమతి అమీనా బేగంలకు చెందిన భూమి విషయంలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. పైన పేర్కొన్న భూమి ఖచ్చితంగా ప్రభుత్వ మానసిక వైద్యశాలలోని భాగం కాదు.

9. యస్.ఏ.నెంబరు.270/2009 లో వెలువరించిన తీర్పులో, ఏ.యస్.నెంబరు. 294/2005లోని తీర్పులోను మరియు ఓ.యస్. నంబరు.1229/1993లో వెలువరించిన తీర్పులోను ప్రస్తుత పిటిషనరులు పార్టీలు కాదని, పైన పేర్కొన్న తీర్పులు ప్రభుత్వ మానసిక వైద్యశాలలోని భూమికి సంబంధించినవి కావని విద్యావంతుడైన పిటిషనరుల న్యాయవాది కోర్టు దృష్టికి కూడా తీసుకువచ్చారు. అలాగే డబ్ల్యు.పి. నంబరు.2927/1999, 20795 మరియు 21384/2006 లో వెలువరించిన ఉత్తర్వును కూడా ఆయన ప్రస్తావించారు.పైన పేర్కొన్న ఉత్తర్వులు ప్రభుత్వ మానసిక వైద్యశాల నిర్మితమైన భూమికి సంబంధించినవి కావు.

10. పిటిషనరుల తరపున విద్యావంతుడైన న్యాయవాది గవర్నమెంట్ ఆఫ్

ఆంధ్రప్రదేశ్ వర్సెస్ తుమ్మల కృష్ణారావు [(1982)2 యస్.సి.సి.134] కేసులో సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును ప్రస్తావిస్తూ ప్రభుత్వ భూమిని అనధికారికంగా ఆక్రమించినప్పుడు **మాత్రమే భూ ఆక్రమణ చట్టం, 1905 ప్రకారం సమగ్ర విచారణ ప్రారంభించవచ్చు.**

**పిటిషనరులు హక్కును వివాదాస్పదం చేస్తున్నారని,** అందువల్ల, పైన పేర్కొన్న తీర్పు నేపథ్యంలో, భూ ఆక్రమణ చట్టం 1905, సెక్షన్ 7 కింద ప్రారంభించిన చర్యలను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఆయన వాదించారు.

11. పైన పేర్కొన్న కేసు తీర్పును ఈ కోర్టు జాగ్రత్తగా పరిశీలించిది.పైన పేర్కొన్న కేసులో హక్కును కోరుతూ నవాబ్ హాబీబుద్దీన్ పై ఉస్మానియా విశ్వవిద్యాలయం దావా వేసింది. అది 1959 లో కొట్టివేయబడింది. ఈ విషయంలో విశ్వవిద్యాలయం సివిల్ అప్పీలు నెంబరు.61/1959 దాఖలు చేసింది.అది కూడా 24-01-1964 తేదీన కొట్టివేయబడింది. ఆ ప్రొసీడింగులలో రాష్ట్ర ప్రభుత్వం పార్టీ కాకపోవడంతో భూ ఆక్రమణ చట్టం, 1905లోని నిబంధనలను రక్షణగా చేసుకుంది. ఈ నేపథ్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం టైటిల్ వివాదం కోల్పోయినందున, గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం టైటిల్ వివాదాస్పద మైనప్పుడు, సమగ్ర విచారణ మొదలు పెట్టేందుకు లేదని తీర్పు చేసింది.

1 (1982) 2 ఎస్‌సిసి 134

12. ప్రస్తుత కేసులో అటువంటి వివాదం అస్సలు లేనే లేదు. ప్రసక్తి స్థలంలోని ప్రతివాది భాగం ప్రభుత్వానికి చెందుతుంది. అందులోనే ప్రభుత్వ మానసిక వైద్యశాల ఉంది. అందులో ఆరోపిత కబ్జాదారులు చిన్న చిన్న ఇళ్లు నిర్మించుకోవడంతో వార్డుల్లోని వ్యక్తులు లోపల ఉండగానే వాళ్లు తాళాలు వేసేస్తున్నారు. ఆ పరిస్థితులలో, రాష్ట్ర ప్రభుత్వం భూ ఆక్రమణల చట్టం 1905 కింద చర్యలు ప్రారంభించింది.రికార్డులో ఉన్న సవాలు చేయబడిన 11-04-2022 తేదీ ఉత్తర్వు దిగువన పునరుద్ఘాటించబడింది:

"బహ్లు ఖాన్ గూడ గ్రామంలోని వార్డు నెంబరు3, బ్లాక్ బి, టి.యస్ నెం.1లో 11 చదరపు మీటర్ల ప్రభుత్వ భూమిని ఎటువంటి చట్టబద్ధమైన టైటిల్ లేకుండా ఆక్రమించినందుకు, పైన పేర్కొన్న 3వ రిఫరెన్సులో శ్రీమతి/శ్రీ ఆఫ్రీన్ బాను, తండ్రి షేక్ ఖాలిద్, టిఎస్.ఎల్.ఇ చట్టంలోని సెక్షన్ 7 కింద నోటీసు జారీ చేశారు. రికార్డుల ప్రకారం సదరు భూమిని 'జి. మెంటల్ హాస్పిటల్ 'గా వర్గీకరించబడింది. అంతే కాకుండా, గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, హైదరాబాద్ ,పైన పేర్కొన్న 1వ మరియు 2వ రిఫరెన్స్

ప్రకారం డబ్ల్యు.పి. (పిల్) నంబరు.4/2019 తేది.24-03-2022లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ భూమిని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న భూమిని కూడా ఆక్రమణదారుల చెర నుంచి

కాపాడాలని మరియు ఆసుపత్రుల్లోని ఆక్రమణలను చట్టపరంగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది. పైన పేర్కొన్న ఆక్రమణ దారు కూడా గతంలో జీవో ఎం.యస్. నెంబరు.58 కింద ప్రభుత్వ మానసిక ఆసుపత్రి ప్రహరీ లోపలి వైపు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నాడు. పసక్తిలో ఉన్న ఈ భూమి ప్రభుత్వ భూమేనని దరఖాస్తుదారు అంగీకరించినట్టుగా ధృవీకరిస్తుంది.

అయితే, తెలంగాణ రాష్ట్ర భూ యాజమాన్య ప్రాధికార సంస్థ (టి.యస్.యల్.ఎం.ఏ) 14-05-2015 నాటి సమావేశంలో తీసుకున్న ప్రభుత్వ విధానపర నిర్ణయం ప్రకారం అంటే 14-05-2015 తేది తెలంగాణ రాష్ట్ర భూ యాజమాన్య ప్రాధికార సంస్థ (టీ.యస్.యల్.ఎం.ఏ) మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్ మెంట్ ఆధీనంలోని ప్రభుత్వ మానసిక వైద్యాలయం ప్రహరీ లోపలి వైపు ఉన్న ఆక్రమణలను క్రమబద్ధీకరించడానికి వైద్య మరియు ఆరోగ్య శాఖకు అభ్యంతరం ఉండడంతో ప్రభుత్వ మానసిక ఆసుపత్రి ప్రహరీ లోపలి వైపు ఉన్న ఆక్రమణలను జీవో ఎం.ఎస్. నెం. 58 కింద క్రమబద్ధీకరించబడానికి అనుమతించరాదని నిర్ణయించింది.

టి. ఎస్. ఎల్. ఈ. చట్టములోని సెక్షన్ 7 కింద నోటీసు జారీ చేసినప్పుడు, పైన పేర్కొన్న 3 వ రిఫరెన్స్ ప్రకారం, అదే రోజు అంటే 30.03.2022 న నోటీసు అందచేస్తూ ఆ భూమి నుండి అతనిని /ఆమెను ఎందుకు ఖాళీ చేయించకూడదో వ్యక్తిగతంగా లేదా

వ్రాతపూర్వకంగా 7 రోజులలో తెలియచేయాలని అతనిని/ ఆమెను కోరడం జరిగింది.

శ్రీ/శ్రీమతి ఆఫ్రీన్ బాను, తండ్రి షేక్ ఖలీద్ పైన చెప్పబడిన 4వ రిఫరెన్స్ ద్వారా తన వివరణను సమర్పించారు.

ఈ విషయమై పైన పేర్కొన్న 5వ రిఫరెన్స్ ప్రకారం, ఆక్రమణదారులకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి, ఎటువంటి చట్టపరమైన సమస్యలకు అవకాశం ఇవ్వకుండా టి.యస్.ఎల్.ఈ చట్ట ప్రకారం ఉత్తర్వులు జారీ చేయడానికి వెంటనే తదుపరి చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ లోని ఆర్.డి.వో.ని కోరుతూ గౌరవనీయ కోర్టుకు స్థాయి నివేదికను సమర్పించవలసి ఉన్నందున వెంటనే సమ్మతిని తెలియ జేయాల్సిందిగా అభ్యర్థించారు.

తదనుసారం, ప్రత్యుత్తరాన్ని (దరఖాస్తు దారులు/ ఆక్రమణ దారులందరూ ఎటువంటి లిఖిత పూర్వక సాక్ష్యం లేకుండా సమర్పించిన సమిష్టి ప్రత్యుత్తరం పైన పేర్కొన్న 4వ రిఫరేన్స్ లో స్వీకరించిన దాని ప్రకారం ఆక్రమణ దారులు బహ్లుల్ ఖాన్ గూడ గ్రామంలోని పాత సర్వే నెం.58 మరియు కొత్త సర్వే నెం.127/1లోని

మొత్తం భూమి ప్రైవేట్ పట్టా భూమిగా ప్రతిపాదిస్తూ వాస్తవానికి ప్రభుత్వమే అక్రమంగా దాన్ని ఆక్రమించిందని మరియు ఆక్రమణదారులు అందులోని ఇతర నివాసితులను ఆక్రమణదారులుగా పేర్కొంటూ ఎల్.ఈ యాక్ట్ ప్రకారం చర్యలు ప్రారంభించడానికి లేదని వాదించారు.

ఇంకా, దశబ్ధాల తరబడి ఆస్తి కలిగి ఉండి, వారి వారి హక్కుల్ని స్థిరపర్చుకున్న వ్యక్తుల్ని తొలగించడానికి ఎల్.ఈ చట్టాన్ని వినియోగించడం సాధ్యం కాదంటూ వాదనలు వినిపిస్తూ ఈ విషయంలో తదుపరి చర్యలను విరమించుకోవాలని అభ్యర్థించారు.

అతని/ఆమె ప్రత్యుత్తరం (దరఖాస్తు దారులు/ ఆక్రమణదారులు అందరూ ఎటువంటి లిఖిత పూర్వక సాక్ష్యం లేకుండా సమర్పించిన సమిష్టి ప్రత్యుత్తరం) జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత మరియు రెవెన్యూ/సర్వే రికార్డులను పరిశీలించిన మీదట అక్రమణకు గురైన భూమి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

నిజ నిర్ధారణ రికార్డు అయిన సేత్వార్ ప్రకారము ప్రధాన భూమి ప్రభుత్వ భూమిగా వర్గీకరించబడింది మరియు తదుపరి రెవెన్యూ రికార్డులు అనగా 1980 వరకు ఉన్న సెసాల పహనీ మరియు పహనీలు (తెలంగాణ ప్రాంతంలో భూమిహక్కు, సాగు వగైరా వివరాలు తెలిపే రెవిన్యూ రిజిస్టరు) ఇంకా తెలంగాణ రికార్డు ప్రకారం ప్రధాన భూమి నిస్సందేహముగా ప్రభుత్వ భూమి. రెవెన్యూ రికార్డులలో, మానసిక వైద్యశాల పేరు 1950 నుండి పేర్కొనబడింది మరియు మానసిక వైద్యశాల ఆధీనంలో ఉంది మరియు అక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిలో కొంత మేర మానసిక వైద్యశాల లోని అధికారుల అధీనంలో ఉంది, అంటే, ప్రభుత్వం ఇంకా ప్రసక్తిలో ఉన్న భూమిపై దరఖాస్తు దారు వద్ద ఎటువంటి లిఖిత పూర్వక సాక్ష్యం లేకపోతే అది ప్రభుత్వ భూమిగా పరిగణింపబడుతుంది మరియు

దరఖాస్తు దారు ప్రసక్తిలో ఉన్న భూమి ఆక్రమణదారుగా పరిగణింపబడతారు మరియు, అందువల్ల, అతను/ఆమె తొలగింపునకు బాధ్యులవుతారు.

కాబట్టి, ప్రసక్తిలో ఉన్న భూమిపై శ్రీమతి/శ్రీ ఆఫ్రిన్ భాను, తండ్రి షేక్ ఖాలిద్ ఆధిపత్యం చట్టవిరుద్ధం మరియు 3వ వార్డ్, బ్లాక్ బి, టి యస్ నెం.1లో 11 చదరపు మీటర్ల విస్తీర్ణం మేర ప్రసక్తిలో ఉన్న భూమి నుండి అతను/ఆమె తొలగింపబడతారు. అతను/ఆమె ఈ ఉత్తర్వును అందుకున్న 48 గంటల లోపు ఆక్రమిత భూమిని ఖాళీ చేయాలి. లేని పక్షంలో అతను/ఆమె తొలగింపబడతారు మరియు ఆవరణను ప్రభుత్వం స్వాధీన పరచు కుంటుంది.

2. రెవెన్యూ రికార్డులలో మానసిక వైద్యశాల పేరు 1950 ల నుండి ప్రస్తావించబడిందని, అది మానసిక వైద్యశాల అధీనం లోనే ఉందని, ఆక్రమణ ప్రభుత్వ భూమిలో భాగమని, టైటిల్ కు సంబంధించి రిట్ పిటిషనర్లు సమర్ధాధికారి దృష్టికి ఎటువంటి పత్రాలు తీసుకురాలేదని పిటిషనురుల వాదనలు విన్న తరువాత సమర్ధాధికారి వెలువరించిన ఉతర్వులు తెలియచేస్తున్నాయి. పిటిషనరుల హక్కులకు సంబంధించి రుజువు పరచే ఏ ఒక్క పత్రాన్ని కూడా ఈ కోర్టు దృష్టికి పిటిషనరులు తీసుకురాలేకపోయారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చర్యలు భూ ఆక్రమణ చట్టం 1905 నిబంధనల ప్రకారమే ఉన్నాయని ఈ కోర్టు అభిప్రాయ పడుతోంది.

14. ఈ కోర్టు పరిశీలన దృష్టిలో పిటిషనరులు ప్రసక్తిలో ఉన్న ఆస్తి పైన ఏలాంటి హక్కులు లేనందున మరియు ఆస్తిపై తమ హక్కును నిరూపించే ఎలాంటి యాజమాన్య పత్రాలు దాఖలు చేయకపోవడం మూలాన మరియు తమకు అనుకూలంగా ఉన్న ఎలాంటి తీర్పు మరియు డిక్రీని సమర్పించలేకపోవడంతో వాళ్లు ఎటువంటి పరిహారానికి అర్హులు కారని తీర్పు చేయడమైనది.

15. ఫలితంగా, రిట్ పిటిషన్ కొట్టివేయడమైనది.వివిధ పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే, వాటిని కొట్టి వేయడమైనది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు..

**సతీష్ చంద్ర శర్మ, ప్రధాన న్యాయమూర్తి .**

**అభినందన్ కుమార్ షావిలి, న్యాయమూర్తి.**

14-06-2022